జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 30-6-2026 పేజీలు : 06

## ఓగులాపూర్‌లో వివో మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించిన
# మంత్రి పొన్నం



**చిగురు మామిడి/జూన్ 29, ప్రజాజ్యోతి**
చిగురుమామిడి మండలం ఓగులాపూర్ లో 10లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వివో మహిళా సమైక్య భవనంను మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాటా ్లడుతూ మహిళా సమైక్య భవనం ప్రారంభం సందర్భంగా ఒగులాపూర్ గ్రామ ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ మహిళా సమైక్య భవనం కేవలం ఒక భవనం మాత్రమే కాదని, గ్రామ ప్రజల ఐక్యతకు, మహిళల సాధికారతకు, గ్రామాభివృద్ధికి ఒక కేంద్ర బిందువుగా నిలవబోతోందన్నారు. మహిళా సంఘాల సమావేశాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, శిక్షణా తరగతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన సమావేశాలు ఇకపై ఒకే చోట నిర్వహించుకునే అవకాశం ఈ భవనం ద్వారా కలుగుతుందన్నారు. కోటి మంది మహిళలను

వివరాలు 8లో...



## ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి

**బీజేపీ ఓట్ల సవరణ పేరుతో ప్రశ్నించే గొంతుల ఓట్లను తొలగించే కుట్ర చేస్తుంది**

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

మిగతా 4లో...

## 100 శాతం పల్స్ పోలియో
# పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



4

**కరీంనగర్ బ్యూరో, జూన్ 29 (ప్రజాజ్యోతి )**
ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసి, నూరు శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని, చుక్కలు తప్పిపోయిన వారిని రెండు రోజుల్లో గుర్తించి చుక్కల మందు వేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు. చిగురు మామిడి మండల కేంద్రంలో ఐదేళ్ల లోపు వయసు గల పిల్లలు ఉన్న ఓ ఇంటిని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియోలో పోలియో చుక్కలు వేయించారా లేదా అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ, ఏఎన్ఎంలతో పల్స్ పోలియో గురించి ఆరా తీశారు. గ్రామంలో ఐదేళ్ల లోపు ఉన్న పిల్లల సంఖ్య, పోలియో చుక్కలు వేసుకున్న వారి శాతం తదితర వివరాలు అడిగారు. సోమ, మంగళవారాల్లో ప్రతి ఇంటిని సందర్శించి పోలియో చుక్కలు వేయని పిల్లలను గుర్తించాలని, వారికి తప్పక చుక్కల మందు వేయాలని ఆదేశించారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**



**సుల్తానాబాద్, జూన్ 29: (ప్రజా జ్యోతి)**
రైతులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ పంపులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. సహకార వారోత్సవాల సందర్భంగా సోమవారం సుల్తానాబాద్ మండలం నీరుకుల గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పెట్రోల్, డీజిల్ బంకును ఆయన ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలో సుమారు రూ.50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలోని 14 సహకార సంఘాల్లో 11 సంఘాలను ఏకం చేసి ఎలిగేడు మండల శివారులో 15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఆధునిక గోదాముల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కోసం భారీ స్థాయిలో గోదాముల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని గోదాములు నిర్మించి రైతులకు నిల్వ సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.

వివరాలు 2లో...

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు





**సుల్తానాబాద్, జూన్ 29: (ప్రజా జ్యోతి)**
రైతులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ పంపులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు.సహకార వారోత్సవాల సందర్భంగా సోమవారం సుల్తానాబాద్ మండలం నీరుకుల గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పెట్రోల్, డీజిల్ బంకును ఆయన ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలో సుమారు రూ.50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలోని 14 సహకార సంఘాల్లో 11 సంఘాలను ఏకం చేసి ఎలిగేడు మండల శివారులో 15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఆధునిక గోదాముల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కోసం భారీ స్థాయిలో గోదాముల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని గోదాములు నిర్మించి రైతులకు నిల్వ సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. నీరుకుల, కోమండ్లపల్లి, రంగంపల్లి, వేగురుపల్లి గ్రామాల ప్రజలకు ఈ పెట్రోల్ బంకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గర్రెపల్లి నుంచి పెగడపల్లి వరకు రూ.100 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని, అలాగే నీరుకుల గ్రామానికి మానేరు తాగునీరు, బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్, ఏఎంసీ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, డీసీఓ శ్రీమాల, ఉప సర్పంచ్ దాసరి సతీష్, సీఈవో బూర్గు సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దన్నాయక్ దామోదర్ రావు, రైతు సెల్ మండల అధ్యక్షుడు పి. రామన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బయ్య గౌడ్, మాజీ సర్పంచుల పురం మండల అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్, పొన్నం చంద్రయ్య గౌడ్, కోటగిరి రమేష్ గౌడ్, గుండేటి దేవేందర్, శ్రీరంగారావు, మున్సిపల్ కౌన్సిలర్లు వర ప్రదీప్, గాజుల రాజమల్లు, చింతల రాజు, సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమకారుల భూహక్కుల సాధనకు జూలై2 నమహాపోరాటం

**భూపోరాటాన్నివిజయవంతం చేయండి : వేములవాడనియోజకవర్గం ఇంచార్జి,సతీష్ పిలుపు**

**తెలంగాణఉద్యమకారులభూ పోరాటానికి సన్నద్ధం కావాలి**



వేములవాడ,జూన్,29:ప్రజాజ్యోతి.
సోమవారం రోజున వేములవాడ పట్టణం లోని తెలంగాణ రక్షణ సేనపార్టీకార్యాలయంలోతెలంగాణరక్షణసేనవేములవాడమండల ం అధ్యక్షులు తోట.కనకయ్య అధ్యక్షతన,సమావేశం జరిగింది తెలంగాణరక్షణసేననియోజకవర్గంఇంచార్జి,సతీష్ మాట్లాడుతు తొలి దశ 1969లో తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది తెలంగాణ అమరులు అయ్యారని,మలిదశతెలంగాణరాష్ట్ర ఉద్యమకారులు 1410మందిఅసువులుబాసారని, సబ్బండా వర్గాలు ఉద్యమంలోపాలుగోన్నారనిఉద్యమములోఅశువులుబసిన వారికుటుంబంలకు 250గజాలు జగఇచ్చిడబులు బెడ్రూమ్ ఇండ్లుకట్టియ్యాలనిజులై2 వతారీకున, భూ,పోరాట,చైర్మన్, బోగే.పద్మఆధ్వర్యంలోతెలంగాణరక్షణసేనరాష్ట్రఅధ్యక్షురాలు,కల్వక ుంట్ల. కవిత అక్క ఆదేశాలు మేరకుఉప్పల్,లో,భాగాయత్‌లోజరిగే సమావేశంకుభూపోరాటం, ఉద్యమకారులు హాజరు కావాలి అని కోరారు. ఈ సమావేశంలో బోగే పద్మ మా ట్లాడుచు,కవితక్క ఆదేశాలుమేర కు,ఉద్యమంనుచేస్తున్నా మనిఉద్యమకారులకు భూమి ఇచ్చేవ రకు పోరాటం ఆగదని, గత ప్రభుత్వం తెలంగాణఉద్యమకారులను మోసం చేసింది అని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యాయం జరుగుతుంది అని ఆశించమని, న్యాయం చే యుటలేదు కాబట్టి ఉద్యమం మొదలు పెట్టమని అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంకేశవ్,రావు అధ్యక్షతన కమిటీ వేశారని, కేశవ రావు ఉద్యమం లో ఏనాడూ తె లంగాణ ఉద్యమం లో పాల్గొనలే దని, అతని ఉద్యమకారుల బాధ లు ఎలాతెలుస్థాయికాలయాపన కొరకే కమిటీ వేశారని అన్నారు. ఉద్యమం మరోమిలియన్,మార్చ్ తలపించేల ఉద్యమకారులు హా జరు అయ్యి విజయవంతం చె య్యాలిఅన్నారు.ఈకార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయ కులు పాలుగోన్నారు.

## ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బీఆర్ఎస్ యూత్ నాయకులు



**ముస్తాబాద్, జూన్ 29 (ప్రజాజ్యోతి):**
ముస్తాబాద్ పట్టణంలోని 253 పోలింగ్ స్టేషన్ పరిధి పోతుగల్ రోడ్డు ప్రాంతంలో సోమవారం రోజు బీఎల్ఓ సర్పంలుతో కలిసి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తూ ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియపై బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్యుమరేషన్ ఫారం పూర్తిగా అర్థం కాకపోతే వెంటనే నింపకుండా బీఎల్ఓ మళ్లీ ఇంటికి వచ్చే వరకు వేచి ఉండాలని సూచించారు. ఫారంలో పొరపాట్లు చేస్తే ఎన్నికల నిబంధనల ప్రకారం మరో ఫారం ఇవ్వకపోవచ్చని తెలిపారు. అలాగే ఫారంలో వైట్‌నర్ ఉపయోగించకూడదని, అన్ని వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని ప్రజలకు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయడానికి బీఎల్ఓలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

## వాసంతి దేవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం




**ఇల్లంతకుంట జూన్ 29(ప్రజాజ్యోతి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని దాచారం ఉన్నత పాఠశాలలో సోమవారం రోజు వాసంతి చారిటబుల్ ట్రస్ట్ ఎస్ వెంకట రామారావు రావు ఎడ్యుకేషనల్ స్కాలర్షిప్ వారి ద్వారా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాణి అధ్యక్షతన గత సంవత్సరం 2025--26 పదవతరగతి లో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన ముగ్గురికి విద్యార్థులకు ఒక లక్ష రూపాయలు(100000) ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి 50.000 వేల రూపాయల బహుమతి .రెండవ స్థానం 30.000 రూపాయలు.మూడవ స్థానం పొందిన విద్యార్థికి గాను 20.000 రూపాయలను అందించిన వాసంతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు భారత్ రావు శరత్ రావుఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుదుముల రేణుక నాగరాజు మాట్లాడుతూ ఈ ట్రస్ట్ ద్వారా గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో గర్వంగా ఉంది అని మీకు గ్రామస్తుల అందరితరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మీరు విద్యార్థులను ప్రోత్సహించే తీరుతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని తెలిపారు ట్రస్ట్ నిర్వాహకులు భారత్ శరత్ రావు లు మాట్లాడుతూ విద్యార్థులు ఇంకా శ్రమించి చదివి ఎక్కువ మార్కులు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాణి విద్యాకమి టి చైర్మన్ ముత్యాలు ఉప సర్పంచ్ అనిత ఉపాధ్యాయులు తుంకుంట నరేందర్ రెడ్డి దావీదు శ్రీను ఆనంద్ శ్రీనివాస్ సంజీవ్ సురేష్ శ్రవణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

**జులై 1 కలెక్టరేట్ల ముట్టడిని విజయవంతం చేయాలి**

**చాడ వెంకట్ రెడ్డి**



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 29 ప్రజా జ్యోతి;
రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని సీపీఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లిలో సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.దస్థలం ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, స్థలం లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని కోరారు. ఒకవైపు పేదలకు ఇళ్లు ఇస్తామని చెబుతూ, మరోవైపు వరంగల్‌లో గుడిసెలు వేసుకున్న పేదలను తొలగించడం సరికాదని విమర్శించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 1న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడికి సీపీఐ పిలుపునిచ్చిందని, జిల్లాలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ విధానాలపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి ఒక్క అర్హ ఓటు కూడా తొలగిపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా త్వరలో వామపక్ష పార్టీలు కలిసి ఉద్యమం చేపడతాయని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సీపీఐ మండల అధ్యక్షుడు రమేష్ వినతిపత్రం అందజేయగా, సంబంధిత మంత్రులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చాడ వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, జిల్లా కార్యవర్గ సభ్యుడు కదారి సునీల్, కార్పొరేటర్ మార్కాపూర్ సూర్య, నాయకులు రమేష్, నవీన్, కల్లేపల్లి రవి, జింక విటల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు బాలసాని లెనిన్, జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల క్రితం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన సంగీతం శ్రీనివాస్

గంభీరావుపేట జూన్ 29 ( ప్రజా జ్యోతి);



గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ సోమవారం రోజున పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించారు. గత 15 రోజుల క్రితం విద్యుత్ షాక్ తో గురైన కాంగ్రెస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మల్యాల రాజ్వీర్ ఆరోగ్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆక్సిడెంట్ లో మరణించిన ఎఎంసి డైరెక్టర్ కోటలింగం కుమారుడైన కోట అనిల్ మరియు బంగ్లా రమేష్ కుమారుడైన అన్వేష్ కారు అదుపుతప్పిన ప్రమాదంలో ఇరువురు దుర్మరణం చెందారు. వారి కుటుంబాలను సంగీతం శ్రీనివాస్ పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. వారికి మనోధైర్యం కల్పించుతు ఆయ కుటుంబా సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల తిరుపతి గౌడ్ పార్టీ సోషల్ మీడియా వారియర్ గౌరీ శంకర్ మరియు సీనియర్ నాయకులు ఎల్లా బాలకృష్ణ, లక్ష్మీనారాయణ గౌడ్, అక్బర్, యాదుల్లా, దమ్మ శ్రీనివాస్ రెడ్డి, అక్కపెల్లి బాలయ్య, బంగ్లా రాజు గౌడ్, యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్ టేకుమల్ల ప్రవీణ్, తాజ్, పాల్గొన్నారు.

# దళారులను నివారించడానికే యూరియా యాప్

**చొప్పదండి నియోజకవర్గం లో రైతులకు అందుబాటులో యూరియా బస్తాలు**

**రైతులను మభ్యపెట్టి రాజకీయ ఉనికిని చాటుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రయత్నం**

**నాడు సాగునీరు ఇవ్వమంటే రాళ్ల వాన పడి పంట నష్టపోయాం అనుకోవాలని రైతులను అవమానించిన చరిత్ర మాజీ ఎమ్మెల్యే రవిశంకర్‌ది**

**అర్ధరాత్రి సైతం వరి కల్లాల వద్దకు వచ్చి రైతులకు భరోసా కల్పించిన రైతు నాయకుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర జూన్ 29: (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో దళారీ వ్యవస్థను నివారించి, రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం యూరియా యాప్ ను తీసుకువచ్చిందని, చొప్పదండి నియోజకవర్గం లో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, రైతులను మభ్యపెట్టి తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని గంగాధర మండలం కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. సోమవారం గంగాధర లోని ప్రజా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ యూరియా యాప్ పనిచేయడం లేదని, యూరియా స్టాక్ లేదని, రైతులు ఇబ్బంది పడుతున్నారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తూ రైతులను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. చొప్పదండి నియోజకవర్గం లో సరిపడా యూరియా ఉందని, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వస్తే వారికి యూరియా ఇప్పిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో 95% ఇండ్లలో స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తున్నారని, మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు కూడా అప్డేట్ అవుతున్నారని, యాప్ లో పేర్లను నమోదు చేసుకుని, సకాలంలో యూరియా తీసుకెళు తున్నారని పేర్కొన్నారు. కెసిఆర్ పదేళ్ల కాలంలో పెద్ద రైతులకు మాత్రమే యూరియా దక్కిందని, చిన్న సన్న కారు రైతులు యూరియా దొరకక ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనిచేస్తున్నారని తెలిపారు. రైతులకు ఏ కష్టం వచ్చినా



స్పందించి సమస్యను పరిష్కరిస్తున్న గొప్ప నాయకుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అని కొనియాడారు. అకాల వర్షాలు కురిసిన సమయంలో కూడా అర్ధరాత్రి సమయంలో కూడా వరికుప్పల వద్దకు వచ్చి రైతులకు భరోసా కల్పించింది ఎమ్మెల్యే సత్యం అని గుర్తు చేశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న అభివృద్ధి లో తాను ఎక్కడ కనుమరుగవుతానోనని మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కు భయం పట్టుకుందని పేర్కొన్నారు. రవిశంకర్ శాశ్వత మాజీ ఎమ్మెల్యే అవుతాడని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంత్రి మహేందర్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, కొమ్మనబోయిన సువిన్ యాదవ్, గోగురి నాగభూషణం రెడ్డి, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పురుమల్ల మనోహర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బైరి సంపత్, రాచమల్ల భాస్కర్,మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, గుజ్జుల బాపురెడ్డి,గుడి ప్రవీణ్ రెడ్డి,మేర్గ కొండయ్య, నక్క అనిల్, మల్లయ్య ,అదిపల్లి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి**

**ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన డిఆర్ఓ**



పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 29 (ప్రజాజ్యోతి;
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి జిల్లాకు చెందిన షమీమ్ సుల్తాన తనకు ఇంటి స్థలం కరీంనగర్ లో ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు కరీంనగర్లో మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హోసింగ్ కు రాస్తూ పరిశీలించాలని డిఆర్ఓ తెలిపారు.రామగుండం జై భీమ్ నగర్ కు చెందిన గూపాల స్వామి తాను పక్షవాతంతో బాధపడుతున్నానని తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని ఎంబీఏ చదువు పూర్తి చేశానని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ధర్మారం మండలం మేదారం గ్రామానికి చెందిన సాన కొమురయ్య అంగన్వాడి టీచర్ గా పని చేస్తున్న కుటుంబం నుంచి అక్రమంగా దివ్యాంగుల పెన్షన్, వితంతు పెన్షన్ పొందుతున్న వారిపై చట్ట ప్రకారమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ డి.విభాగ పర్యవేక్షకులు ఈశ్వర ప్రసాద్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగ నీయమకాలు

ఇల్లంతకుంట జూన్ 29(ప్రజాజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల రహీంఖాన్ పేటలో సహాయ వంటమనిషి మరియు ఏఎన్ఎమ్ పోస్ట్‌లకు తాత్కాలిక ప్రాతిపదికన భర్తీచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమవారం రోజు ఒక ప్రకటనలో కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సహాయ వంటమనిషి పోస్టు 7వ.తరగతి ఉత్తీర్ణత ఏ ఎన్ ఏ ఎమ్ పోస్టు ఇంటర్మీడియట్ మరియు ఏ ఏ ఎమ్ ట్రైనింగ్ చేసిన వారు అర్హులనీ వయస్సు 01-06-2026వరకు 45 సంవత్సరాల లోపు ఉండాలి అర్హత కలిగిన అభ్యర్థులు తమ ధరఖాస్తుల తేది 02-07-2026 5గంటల లోపు ఇల్లంతకుంట మండల వనరుల కేంద్రంలో అందచేయగలరనీ తెలిపారు

# 100 శాతం పల్స్ పోలియో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ బ్యూరో, జూన్ 29 (ప్రజాజ్యోతి )**
ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసి, నూరు శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని, చుక్కలు తప్పిపోయిన వారిని రెండు రోజుల్లో గుర్తించి చుక్కల మందు వేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు.చిగురు మామిడి మండల కేంద్రంలో ఐదేళ్ల లోపు వయసు గల పిల్లలు ఉన్న ఓ ఇంటిని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియోలో పోలియో చుక్కలు వేయించారా లేదా అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ, ఏఎన్ఎంలతో పల్స్ పోలియో గురించి ఆరా తీశారు. గ్రామంలో ఐదేళ్ల లోపు ఉన్న పిల్లల సంఖ్య, పోలియో చుక్కలు వేసుకున్న వారి శాతం తదితర వివరాలు అడిగారు. సోమ, మంగళవారాల్లో ప్రతి ఇంటిని సందర్శించి పోలియో చుక్కలు వేయని పిల్లలను గుర్తించాలని, వారికి తప్పక చుక్కల మందు వేయాలని ఆదేశించారు. నూరు శాతం ఐదేళ్లలోపు పిల్లలకు చుక్కల మందు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చుక్కల మందు తీసుకొని వారు ఒక్కరు కూడా ఉండరాదని అన్నారు. వేరే ప్రాంతాలకు ఎవరైనా వెళ్ళినట్లయితే అక్కడ పోలియో చుక్కలు వేసుకున్నారో లేదో కనుక్కోవాలని తెలిపారు.

**ఎస్ఐఆర్ వేగవంతంగా పూర్తి చేయాలి..**
ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎస్.ఐ.ఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బి ఎల్ ఓ లకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ ప్రక్రియ పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి తప్పిదాలూ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎంతమంది ఓటర్లను మ్యాపింగ్ చేశారని, ఆన్లైన్ ప్రక్రియ ఎలా సాగుతోందని ఆరా తీశారు. ఎస్ ఐ ఆర్ పై ప్రజలకు తగిన అవగాహన కల్పిస్తూ ముందుకు సాగితే ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఓటర్లతోనూ మాట్లాడారు. ఓటర్లు బి ఎల్ ఓ కు సహకరించాలని కోరారు. సూపర్వైజర్లు, బి ఎల్ వో లు సమన్వయంతో ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.కలెక్టర్ వెంట సర్పంచ్ భవాని, ఏఎన్ఎం లక్ష్మి, గ్రామ కార్యదర్శి రమేష్ తదితరులు ఉన్నారు.

# ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి

**బీజేపీ ఓట్ల సవరణ పేరుతో ప్రశ్నించే గొంతుల ఓట్లను తొలగించే కుట్ర చేస్తుంది**

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**కొనరావుపేట, జూన్.29(ప్రజాజ్యోతి)**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు కోనరావుపేట మండల కేంద్రంలో బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) నిర్వహించిన అవగాహన సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. అనంతరం జై సేవాలాల్ భూక్యా రెడ్డి తండా పరిధిలో హనుమాన్ తండాలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో విప్ పాల్గొన్నారు... ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గతంలో 2002లో చేపట్టిన ఓటరు జాబితా సవరణ కార్యక్రమం తరహాలోనే ప్రస్తుతం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు పేరు బీఎల్ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలని తెలిపారు.. ఎన్నికల సంఘం అనుమానాస్పద లేదా పరిశీలన జాబితాలో చేర్చిన ఓట్లకు సంబంధించి ఆయా ఓటర్లకు బీఎల్ఏలు సమాచారం అందించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే, సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో సుమారు 50 వేల ఓట్లు అనమలిష్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు.. ఎన్నికల్లో తిరిగినట్లుగా మళ్లి బిఎల్ఏ ఇంటి ఇంటికి తిరిగి ఓట్ల సవరణలో ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు.గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారు, విదేశాల్లో చదువు కుంటున్న వారి వివరాలను కుటుంబ సభ్యులు బీఎల్ఏలకు అందించాలని చెప్పారు. అవసరమైతే కుటుంబ సభ్యులు



అఫిడవిట్ రూపంలో సంబంధిత అధికారులకు వివరాలు సమర్పించాలని తెలిపారు. అనేక గ్రామాల్లో ఇప్పటికే 80 శాతానికి పైగా ఓటరు మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు. ఇటీవల నియోజకవర్గ స్థాయిలో బీఎల్ఏలకు శిక్షణ శిబిరాలు కూడా నిర్వహించామని చెప్పారు. బీజేపీ ఓట్ల సవరణ పేరుతో ప్రశ్నించే గొంతుల ఓట్లను తొలగించే కుట్ర చేస్తుంది ఈ సందర్భంగా బీజేపీ ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు ప్రతిపక్షాలకు చెందిన ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో బీజేపీకి నచ్చని వారి ఓట్లను లక్షల సంఖ్యలో తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణలో కూడా సుమారు 80 లక్షల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. మొన్నటి తమిళనాడు ఎన్నికలలో మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ స్వంత నియోజకవర్గంలో సుమారు 30 వేల ఓట్లు తొలగించడం వలన వారు ఓడిపోవడం జరిగిందన్నారు.ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా తమ ఓటు జాబితాలో ఉందో లేదో వెంటనే తనిఖీ చేసుకోవాలని, ఓటు హక్కును కాపాడుకోవాలని విప్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, సర్పంచులు కాశీరాం, లక్ష్మారెడ్డి ,దేవరాజ్ ,నరేష్ నాయక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రభాకర్, సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య యాదవ్, జిల్లా నాయకులు ఫిరోజ్ పాషా, గోట్టే రుక్మిణి, చందనగిరి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి

**తిమ్మాపూర్ జూన్ 29 (ప్రజాజ్యోతి)**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం అందించాలని భోజన ఏజెన్సీ వాళ్లకు, ప్రిన్సిపాల్ వనజ కు సూచించారు. విద్యార్థులకు సకాలంలో భోజనం పెట్టకపోయినా, మెను పాటించకపోయినా తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. మధ్యాహ్నభోజన నాణ్యతను ఉపాధ్యా యులు తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మారెడ్డి ఉన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్యకరమైన భోజనం నాణ్యమైన విద్య అందించాలి :తహసీల్దార్

**ఇల్లంతకుంట జూన్ 29 (ప్రజజ్యోతి)**



ఆరోగ్యకరమైన భోజనం అందించటంతో పాటుగా.నాణ్యమైన. మంచి విద్యను అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట తహాసీల్దార్ రాచకట్ల సురేష్ సూచించారు. సోమవారం రోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పనితీరును స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో కలిసి, మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్ పై వివిధ రాజకీయ పార్టీ నాయకులకు అవగాహన



**గంభీరావుపేట జూన్ 29 (ప్రజా జ్యోతి)**
గంభీరావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో సోమవారం రోజునఓటర్ జాబితా సవరణలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్ పై తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలపై వివిధ పార్టీల నాయకులకు ఏఈఆర్ఓ మారుతీ రెడ్డి అవగాహన నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో పార్టీ నాయకులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అర్హులైన ఓటర్లకు ఓటు హక్కు కల్పించి అనర్హులను తొలగించడమే సర్ లక్ష్యం అని అందుకు ప్రతి రాజకీయ పార్టీ నాయకులు అర్హుడైన ప్రతి ఒక్క ఓటర్ కు ఓటు హక్కు కలిగే విధంగా జాగ్రత్త పడాలని సూచించారు. ప్రతి ఇంటింటా బి ఎల్ ఓ లు పంపిణీ చేసిన ఓటర్ నమోదు దరఖాస్తులు తప్పులు లేకుండా ఆయా ప్రాంతాల పార్టీ నాయకులు చూసుకోవాల్సిందిగా కోరారు. 2002 ఓటర్ జాబితాలో ఉన్న విధంగా దరఖాస్తు తప్పులు లేకుండా ఫామ్ నింపాలని,ఓటర్ జాబితా సర్వేలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం ఐ విజయవంతం చేయాలన్నారు. మండల వ్యాప్తంగా 36737 ఓటర్లకు గాను, ఇప్పటివరకు 25918 మంది ఓటర్లకు బిఎల్వోలు ఓటర్ నమోదు దరఖాస్తులు అందజేసినట్లు ఏ ఈఆర్ఓ ఈ సందర్భంగా తెలిపారు. 10819 మంది ఓటర్లకు దరఖాస్తులు అందజేయాల్సి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ సత్యంతో పాటు బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్, బిఆర్ఎస్ పార్టీ పిట్ల బాబు, నాయకులు కొక్కు దేవేందర్, సర్వోత్తమ్, లతోపాటు వివిధ పార్టీ నాయకులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఇంటి స్థలాల కోసం జులై 2న జరిగే భూ పోరాటాన్ని విజయవంతం చేద్దాం

### సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ మజీద్




**సిరిసిల్ల టౌన్ జూన్ 29(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ భోగే పద్మ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా ఇన్చార్జ్ మజీద్, ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ భోగి పద్మ సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం జులై 2న జరిగే హైదరాబాద్లోని ఉప్పల్ భగాయత్ ప్రాంతంలోని స్థలాన్ని ఉద్యమకారుల కు భూ పంపిణీ చేయాలని టిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవితక్క చేపడుతున్న భూ పోరాటాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు భూమి పంపిణీ చేయాలనే ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మజీద్, పద్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో 1200 మంది ప్రాణ త్యాగాలు చేయడం జరిగిందన్నారు. ఆ కుటుంబాలు తెలంగాణ రాష్ట్రం సాధించినా కూడా బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు హామీలు ఇచ్చి ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో వీధిన పడ్డాయ న్నారు. ఉద్యమంలో ఎంతోమంది ఉద్యమకారులు జైలుకు వెళ్లి మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా చితికిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు ఉద్యమకా రులకు250 గజాల ఇంటి స్థలం, పెన్షన్లు, ఇంటికో ఉద్యోగం ఇచ్చి ఆదుకుంటామని హామీలు ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా కూడా ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. జులై 2న ఉద్యమకారులందరూ తమ హక్కుల భాగమైన ఇంటి స్థలం పొందుట కోసం పార్టీలకు అతీతంగా ఉద్యమకారులు, మద్దతుదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రక్షణ సేన నాయకులు కదిరే భాస్కర్ గౌడ్, జావీద్, రేణుక, లాస్య, అక్కపల్లి భూపతి, లాల్ మహమ్మద్, సాలెంద్రీ నవీన్, కోడి ముంజ బాబు, బైరి రాజేష్, బండి శ్రీహరి, మోహన్ రెడ్డి, అనూష, లహరి, అజీజ్, తోట కనకయ్య, చామనపల్లి చంద్రశేఖర్, అవదుర్తి శ్రవణ్, సయ్యద్ రజక్, దేవా, అనసూర్య, అంతగిరి సంపత్, దుస్స రవీందర్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా డీఎంహెచ్వోగా వై. పవిత్ర నియామకం

### జూన్ 30న పదవీ విరమణ చేయనున్న డాక్టర్ ప్రమోద్ కుమార్

### సమన్వయంతో సేవలందించిన అధికారికి ప్రశంసలు

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 29 (ప్రజాజ్యోతి):**





పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ (డీఎంహెచ్వో) అధికారిగా డాక్టర్ వై. పవిత్రను నియమిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రోగ్రామ్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న ఆమెను పెద్దపల్లి జిల్లా డీఎంహెచ్వోగా నియమించారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఆయన స్థానంలో డాక్టర్ వై. పవిత్ర బాధ్యతలు చేపట్టనున్నారు. డాక్టర్ ప్రమోద్ కుమార్ గతంలో జగిత్యాల జిల్లా డీఎంహెచ్వోగా సేవలందించారు. అనంతరం గత డిసెంబర్ నెలలో డిప్యూటేషన్పై పెద్దపల్లి జిల్లా డీఎంహెచ్వోగా నియమితులయ్యారు. పదవీకాలంలో జిల్లా వైద్య ఆరోగ్య సేవల మెరుగుదలకు కృషి చేయడంతో పాటు అధికారులు, వైద్యులు, సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తూ పరిపాలనలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలు, సమీక్ష సమావేశాలు, వైద్య సేవల పర్యవేక్షణలో చురుకుగా వ్యవహరించిన ఆయనకు సహోద్యోగులు, వైద్య సిబ్బంది నుంచి మంచి ఆదరణ లభించింది. ఇదిలా ఉండగా, నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నియమితులైన డాక్టర్ వై. పవిత్ర త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆమె నాయకత్వంలో జిల్లాలో ప్రజారోగ్య సేవలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని వైద్యశాఖ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# బోగంపాడు మహోత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం

### మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రణవ్ బాబు, ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి ఆహ్వానించిన గ్రామ ప్రతినిధులు





**ఇల్లందకుంట జూన్ 29(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలం బోగంపాడు గ్రామంలో జూలై 3, 4, 5 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించనున్న శ్రీ భూలక్ష్మి--మహాలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ తల్లి, మధునమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాలకు గ్రామ ప్రతినిధులు రాష్ట్ర, నియోజకవర్గ స్థాయి ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొడతల ప్రణవ్ బాబును కలిసి కార్యక్రమానికి విచ్చేయాలని ఆహ్వానించారు. అనంతరం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ను కలిసి ప్రతిష్ఠాపన మహోత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ మహోత్స వాల్లో వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు, యాగాలు, అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠాపన, పూర్ణాహుతి, అన్నదాన కార్యక్రమా లు, భక్తి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. ఈ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఆహ్వాన కార్యక్రమంలో బోగంపాడు గ్రామ సర్పంచ్ ఏలేటి నిర్మల--రఘుప తి రెడ్డి, ఉపసర్పంచ్ కాసం ఇంద్రారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కళ్లెం సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు ఎక్కడి మధుసూదన్ రెడ్డి, జిల్లెల్ల తిరుపతి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నర్రా తిరుపతి రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నర్రా సంజీవరెడ్డి తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు. మహోత్సవాలను విజయవంతం చేసేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి: మంత్రి పొన్నం ప్రభాకర్



**సైదాపూర్, జూన్ 29(ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం గోడిశాల గ్రామంలో ఎల్లమ్మ అమ్మవారి బోనాల వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రం అంతటా సమృద్ధిగా వర్షాలు కురియాలని, రైతులు పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామీణ సంప్రదాయాలు, పండుగలు మన సంస్కృతికి ప్రతీకలని, ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జున్నోతుల రాజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, గుండారపు శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# రూ.14.40 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభం

**పెద్దబొంకూరులో హై లెవెల్ వంతెన ప్రారంభం**

**- పెద్దకల్వల శివాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదు: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 29 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. సోమవారం పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూరు గ్రామంలో రూ.2.40 కోట్ల వ్యయంతో నిర్మించిన హై లెవెల్ వంతెనను, రూ.12 కోట్లతో నిర్మించిన నిట్టూరు--కాచాపూర్ నూతన బీటీ రోడ్డును స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం పెద్దకల్వల గ్రామంలోని శివాలయంలో సీఎస్ఆర్/సీజీఎఫ్ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న రాజగోపురం, అర్చకుల వసతి గృహానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విజయరమణరావు మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేనంత వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రజల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో పెద్దబొంకూరు హై లెవెల్ వంతెనను నిర్మించామని, వర్షాకాలంలో వరదల కారణంగా ఎదురయ్యే ఇబ్బందులను ఈ వంతెనతో అధిగమించవచ్చని తెలిపారు. నిట్టూరు నుంచి కాచాపూర్ వరకు రూ.12 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డు గ్రామాలు, మండలాలను అనుసంధానం చేస్తూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందిస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లే ప్రజలకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో నూతన బస్ డిపో, బైపాస్ రోడ్డు, ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, నూతన పోలీస్ స్టేషన్లు, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీల అభివృద్ధి, అమృత్ పథకం పనులు, హై లెవెల్ వంతెనలు, డబుల్ లైన్ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు రుణమాఫీ, రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ తదితర సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో నిట్టూరు--వెంకట్రావుపల్లి మధ్య నూతన వంతెన నిర్మాణం కూడా చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ శాఖ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీలు పాలితులుగా కాదు..పాలకులుగా ఎదగండి

**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

**- జిల్లాలో బీసీ భవనం కోసం కృషి - బీసీ జేపీసీ జిల్లా చైర్పర్సన్ దాసరి ఉష**

**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 29 ప్రజా జ్యోతి;**
దశాబ్దాల రాజకీయ బానిసత్వానికి చరమగీతం పాడి,బీసీలు బానిసలుగా కాకుండా బాదుషాలుగా ఎదగాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్లో బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ అధ్యక్షతన నిర్వహించిన బీసీల ఆత్మీయ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,బీసీ జేఏసీ జిల్లా చైర్పర్సన్ దాసరి ఉష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దశాబ్దాల రాజకీయ బానిసత్వానికి చరమగీతం పాడాలని బీసీ సమాజానికి పిలుపునిచ్చారు. రాష్ట్ర జనాభాలో 60 శాతానికి పైగా ఉండి,136 కులాల మద్దతు కలిగిన బీసీలు బలహీన వర్గాలు కాదని,వారు ఈ సమాజానికి వెన్నెముక వంటి బలమైన శక్తి అని చెప్పారు. రాబోయే 2028 ఎన్నికలే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో 60 మంది బీసీ అభ్యర్థులను గెలిపించుకుని అసెంబ్లీకి పంపడమే బీసీ ఉద్యమ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.ఓటు అనే పదునైన ఆయుధాన్ని ఉపయోగించి అగ్రకులాల ఆధిపత్యాన్ని ఓడించాలని,తద్వారా రాష్ట్ర పాలనలో బీసీల ముద్ర ఉండాలని పిలుపునిచ్చారు. బీసీలకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామని హామీలిచ్చిన రాజకీయ పార్టీలు ఆ మాట నిలబెట్టుకోలేదని, కేవలం ఓట్ల కోసమే బీసీలను వాడుకుంటున్నాయని మండిపడ్డారు. బీసీలు పాలితులుగా మిగిలిపోవద్దని, పాలకులై తెలంగాణను శాసించాలని శ్రీనివాస్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు సమావేశంలో ఉన్న బీసీ ప్రతినిధులలో సరికొత్త ఉత్తేజాన్ని, పోరాట పటిమను నింపాయి. ఇకనుండి అగ్రకులాలకు ఓటు వేయడాన్ని నిరాకరించాలని, కులాల వారీగా చీలిపోకుండా, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో కలిసి బీసీలు ఐక్యంగా పోరాడితేనే సర్దార్ సర్వాయి పాపన్న ఆశించిన సమసమాజం సాధ్యమవుతుందని జాజుల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న వివిధ కుల సంఘాలను ఏకతాటిపైకి తెచ్చేందుకు,బీసీల సంక్షేమం కోసం ఒక ప్రత్యేక బీసీ భవనం



ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని బీసీ జేఏసీ జిల్లా చైర్పర్సన్ దాసరి ఉష స్పష్టం చేశారు. స్థానికంగా నిర్వహించిన బీసీ నాయకుల సమావేశంలో ఆమె ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ జిల్లాలో బీసీ భవన నిర్మాణ ఆవశ్యకతపై ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర మంత్రులతో చర్చిస్తామని, ఈ భవన నిర్మాణానికి గట్టి ప్రయత్నం చేస్తామని ఆమె పేర్కొన్నారు. రాబోయే రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నామని, అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలలో తమ బలాన్ని నిరూపించుకుంటామని ఉష ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో గ్రామ మరియు వార్డు స్థాయి వరకు బలమైన కమిటీలను ఏర్పాటు చేసి,బీసీ వాదాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లేలా ఉద్యమిస్తామని ఆమె పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం పెద్దల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, బీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ విద్యార్థి జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, మాజీ ఫిషరీస్ చైర్మన్ చేతి ధర్మయ్య, బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండ సతీష్,మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న,జిల్లా మహిళా అధ్యక్షురాలు మండే లక్ష్మి, నాగమణి,జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లక్ష్మణ్,సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు ఆసరి రాజయ్య,పెద్దపల్లి మండల అధ్యక్షుడు కలవేన రవి,ధర్మారం అధ్యక్షుడు చాగంటి కొండయ్య తోపాటు రమేష్,లక్ష్మణ్,బుగ్గ రామస్వామి, కాల్వ రమేష్,పోల్దాసరి సాయికుమార్, సదానందం,అబ్దుల్ మాలిక్,రవీందర్,బీరం రవి,అశోక్,రమేష్, కన్నం శ్రావణ్,అరవింద్,తదితర నాయకులకు పాల్గొన్నారు

# దశబ్దకాల డ్రైనేజీ సమస్యకు ఒక్క రోజులో చెక్

## కౌన్సిలర్ల విజ్ఞప్తితో24గంటల్లో సమస్యకు పరిష్కారం



**వేములవాడ,జూన్,29:ప్రజాజ్యోతి.**
వేములవాడ పట్టణ ప్రజల సమస్యల పరిష్కారంలో వేగం, స్పందన, సమన్వయం ఉంటే ఫలితాలు ఎలా ఉంటాయో వేములవాడ మున్సిపల్ యంత్రాంగం మరోసారి నిరూపించింది. తిప్పాపూర్ ఏరియా ఆస్పత్రి ఎదుట దశాబ్దకాలంగా పేరుకుపోయిన డ్రైనేజీ సమస్యపై స్థానికులు చేసిన ఫిర్యాదుకు కేవలం 24 గంటల్లోనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టింది. వేములవాడ మున్సిపల్ పరిధిలోని విలీనమైన తిప్పాపూర్ ఏరియా ఆస్పత్రి ముందు డ్రైనేజీల్లో దశాబ్దకాలంగా చెత్త, మట్టి, వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగునీరు నిలిచిపోయి తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. ఆస్పత్రికి వచ్చే రోగులు, వాహనదారులు, పాదచారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని స్థానిక కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు.ఆదివారం స్వయంగా ఘటనాస్థలికి చేరుకున్న చైర్మన్ పరిస్థితిని పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించి జేసీబీ సహాయంతో దాదాపు పది సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్త, మట్టి, వ్యర్థాలను పూర్తిగా తొలగించారు. మురుగునీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న అవరోధాలను తొలగించి డ్రైనేజీ వ్యవస్థను సాధారణ స్థితికి తీసుకొచ్చారు,ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని వెంటనే పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. తిప్పాపూర్ 7, 8వ వార్డుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించామని, స్థానిక కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్,మైలారం శ్రీనివాస్ లు ప్రజల మధ్య ఉంటూ సమస్యలను వెంటనే తమ దృష్టికి తీసుకురావడం వల్ల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. డ్రైనేజీలు, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వబోమని స్పష్టం చేశారు. తాత్కాలిక చర్యలతో కాకుండా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. దశాబ్దకాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న తిప్పాపూర్ లోని డ్రైనేజీ సమస్య ఒక్కరోజులోనే తొలగిపోవడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు, ఆస్పత్రికి వచ్చే రోగులు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్న మున్సిపల్ యంత్రాంగం పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ నాయకులు కాసారపు తిరుపతి,వార్డు ప్రజలు ఉన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో రోజుకు 1,200 మంది ఓపీ సేవలు

**సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 29 ప్రజా జ్యోతి;**
పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ప్రతిరోజూ సుమారు 1,200 మంది ఓపీ సేవలను వినియోగించుకుంటున్నట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటిని మరిగించి లేదా శుద్ధి చేసి తాగాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. బయట ఆహారం తీసుకోవడం మానుకోవాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.సోమవారం ఆసుపత్రిలో గైనకాలజీ విభాగంలో 9 ప్రసవాలు, ఒక ట్యూబెక్టమీ, ఒక సల్పింజెక్టమీ, ఆర్థోపెడిక్ విభాగంలో 6, జనరల్ సర్జరీలో 2, ఆప్తమాలజీ విభాగంలో 3 శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఆధునిక వైద్య పరికరాల ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా ఆసుపత్రిలోని రూమ్ నంబర్-16లో అందుబాటులో ఉంటానని, ఆసుపత్రి సేవలపై ఫిర్యాదులు, సూచనల కోసం ప్రజలు నేరుగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించవచ్చుని డాక్టర్ శ్రీధర్ తెలిపారు.

## దేవాలయాల్లో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 29 ప్రజాజ్యోతి**



పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలోని శ్రీరాజరాజేశ్వర శివ పంచాయతన క్షేత్రంలో రూ.40 లక్షల సీజీఎఫ్ నిధులతో నిర్మించనున్న రాజగోపురం, అర్చకుల వసతి గదుల నిర్మాణ పనులకు సోమవారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఆయన శివాలయంలో అమ్మవారికి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ను ఘనంగా సన్మానించారు. అనంతరం బొంపెల్లి గ్రామంలోని శ్రీరంగనాథ స్వామి ఆలయాన్ని సందర్శించిన విజయ రమణారావు.. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి రథోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## గంగమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,జూన్,29:ప్రజాజ్యోతి.**
వేములవాడ నియోజకవర్గం రుద్రంగి మండలకేంద్రంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగమ్మ జాతర మరియు వార్షికోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గంగమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.గంగమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కూరవలని పాడిపంటలతో ప్రజలు రైతులు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు. అనంతరం గంగపుత్ర సంఘ సభ్యులు మాట్లాడుతూ.గంగమ్మ ఆలయం వద్ద విద్యుత్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కొరగానే స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి దాదాపు 5లక్షల రూపాయలతో విద్యుత్ పరికరాలు ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

**కొనరావుపేట, జూన్.29(ప్రజాజ్యోతి)**



కొనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరికి రైతుకు భారీ నష్టాన్ని మిగిల్చింది. రైతు దుద్దేటి తిరుపతి, వ్యవసాయ పనులు చేస్తున్న క్రమంలో దాదాపు 70 వేల రూపాయల ఎద్దు విద్యుత్ పోల్ సపోర్ట్ వైర్ నుంచి వచ్చిన కరెంట్ షాక్ కు గురై మృతి చెందింది. షాక్ వస్తుందని విద్యుత్ శాఖ అధికారులకు. పలుమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.తనను ప్రభుత్వం విద్యుత్ శాఖ అధికారులు ఆదుకోవాలని వేడుకున్నాడు.

## ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ బ్యాగుల పంపిణీ



**చొప్పదండి, జూన్ 29 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి ఉదారం శ్రీనివాస్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. శ్రీనివాస్ తన కుమార్తె మాన్విత ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా తన జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహిఒచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గాజుల వీరేశం మాట్లాడుతూ బ్యాగుల పంపిణీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థులు ప్రాథమిక పాఠశాలకు ఎల్లప్పుడు ఇదే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్రామం లోని పిల్లలను స్కూల్లో చేర్పించి ప్రాథమిక పాఠశాల ను కాపాడుకోవాలని అన్నారు. గ్రామ సర్పంచ్ ఆనంద్, మను మయ సంఘం అధ్యక్షులు ఉదరం కనుక చారి,పూర్వ విద్యార్థులు వెల్మ బాపురెడ్డి, కొలపురి నాంపెల్లి, మెండే కొమురయ్య, జోగినపెల్లి శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయులు సాధశివ్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పత్తి సాగుపై అవగాహన సదస్సు



**గంగాధర జూన్ 29: (ప్రజాజ్యోతి):**
మండలంలోని కాచిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం వ్యవసాయ శాఖ అధికారులు ప్రకృతి వ్యవసాయం, హెచ్ఎపీఎస్ పత్తి సాగుపై అవగాహన సమావేశం నిర్వహించరు.ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త డా.పి.మధుకర్ రావు మాట్లాడుతూ.. హెచ్ఎపీఎస్ పత్తి సాగు పద్ధతులను రైతులు అనుసరించడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చున్నారు. మండల వ్యవసాయ అధికారి ఆర్.శ్రీనివాస్, ఏఈవో సాయికృష్ణ, సర్పంచ్ కొల మమత రాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడరాజన్నగుడినుండికోరుట్లబస్సుస్టాండ్,రహదారిపై వర్షపునీటి నిల్వ సమస్యకు పరిష్కారానికిచర్యలు: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ,జూన్,29:ప్రజాజ్యోతి.**
వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా, డ్రైనేజీ వ్యవస్థలోకి సాఫీగా వెళ్లేలా మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్వయంగా పనులను పరిశీలిస్తూ, అధికారులకు అవసరమైన సూచనలు అందించి పనులను దగ్గరుండి చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోవడంతో ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు డ్రైనేజీ మార్గాలను సరిచేసి, వర్షపు నీరు వేగంగా డ్రైనేజీలోకి వెళ్లేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు మున్సిపాలిటీ నిరంతరం కృషి



చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఏఈ అనన్య, స్థానిక కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, అన్నారం శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాల వేడుకల్లో మంత్రి అడ్లూరి

**ధర్మారం,జూన్ 29(ప్రజా జ్యోతి న్యూస్):**
ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, భక్తులు, అధికారులు



తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నగరపాలక సంస్థ 'ప్రజావాణి'లో 11 దరఖాస్తుల స్వీకరణ




**కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 29(ప్రజాజ్యోతి):**
కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతి వేదికగా 'ప్రజావాణి' కార్యక్రమం జరిగింది. సోమవారం నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ వివిధ డివిజన్ల ప్రజల నుండి వచ్చిన పలు సమస్యల పరిష్కారంకు సంబంధించిన దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. ఇంజనీరింగ్ 2, టౌన్ ప్లానింగ్ 6, రెవెన్యూ 2, ఇందిరమ్మ 1 చొప్పున మొత్తం 11 దరఖాస్తులు ప్రజావాణికి రావడం జరిగింది. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై నగరపాలక సంస్థ విభాగాల వారిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. "ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఒక్క ఆర్జీని పెండింగ్ లేకుండా పరిశీలించాలన్నారు. సంబంధిత విభాగాల అధికారులు వచ్చిన దరఖాస్తుల పై క్షేత్రస్థాయిలో పరిశీలించి...త్వరగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సెక్షన్ల వారిగా వచ్చిన ప్రజా సమస్యల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి.. సమస్యను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి లో అదనపు కమీషనర్లు సువార్త, ఆయాజ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహార్, టౌన్ ప్లానింగ్ అధికారులు డీసిపి బషీరొద్దిన్, శ్రీధర్, వెటర్నరీ అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, సూపరింటెండెంట్ షాహిదా, పలు సెక్షన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటరు కార్డు ఉండే విధంగా కాంగ్రెస్ నాయకులు అప్రమత్తంగా ఉండాలి

### మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 29 (ప్రజాజ్యోతి)**
అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండే విధంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎంపీపీ కోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. కేజిఎల్ ఫంక్షన్ హాల్లో సోమవారం రోజున సార్ సర్వేపై బూతు లెవెల్ ఏజెంట్లతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. సర్వేపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు .గా జన వీణ సదయ్య. కాంగ్రెస్ పార్టీ. జిల్లా ఉపాధ్యక్షుడు మునీర్. వ్యవసాయ మార్కెట్



చైర్మన్ రా మీడి తిరుపతిరెడ్డి. వైస్ చైర్మన్ రాజమల్లు. వివిధ గ్రామాల. మాజీ ఎంపీటీసీలు. సర్పంచులు ..మాజీ సర్పంచ్లు. కాంగ్రెస్ పార్టీ నాయకులు .కార్యకర్తలు. తదితరులు. పాల్గొన్నారు.

## రోడ్లు, ఎస్ డబ్ల్యూజి పైపులైన్ డ్రైనేజి అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 29(ప్రజా జ్యోతి):**
నగర ప్రజల జీవన ప్రమాణాలను మరింత పెంచేందుకు నిధులు కేటాయించి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్నట్లు మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా సోమవారం రోజు 35 వ డివిజన్ కాపువాడలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, స్థానిక కార్పోరేటర్ సాధవేణి సుజాత శ్రీనివాస్ తో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నగరపాలక సంస్థ కు చెందిన 51 లక్షల సాధారణ నిధులతో పలు కాలనీల్లో సీసీ రోడ్లు, ఎస్ డబ్ల్యూజి పైపులైన్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం కాపువాడ పలు కాలనీల్లో కమీషనర్, డిప్యూటీ మేయర్ తో కలిసి స్థానిక ప్రజల సమస్యలను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగరంలోని అన్ని డివిజన్లను సమాంతరంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. కాపువాడలో సుధీర్ఘ కాలంగా ఉన్న సిసి రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజల సమస్యల దృష్టిలో పెట్టుకొని ప్రాధాన్యత గా దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యతతో పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మరో వైపు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. నగర వ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి పనులను ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ఇంచార్జ్ ఈఈ లచ్చిరెడ్డి, స్థానిక మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### - ఎంఈఓ రంగనాథ శర్మ



**రామడుగు, జూన్ 29 (ప్రజాజ్యోతి)**
విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందజేయాలని రామడుగు ఎంఈఓ రంగనాథ శర్మ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషకాలతో కూడిన, మెనూ ప్రకారం మాత్రమే ప్రతిరోజు భోజనం అందించాలని అన్నారు. అలాగే భోజనం తయారీ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత, వంటశాల పరిశుభ్రత, తాగునీటి వినియోగం, నాణ్యమైన గుడిసరుకుల వినియోగం ఆహార పదార్థాలను పరిశుభ్రంగా నిలువ చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని లేనియెడల చర్యలు తప్పవని ప్రధానోపాధ్యాయులను సూచించారు.

## ఓగులాపూర్‌లో వివో మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం





**చిగురు మామిడి/జూన్ 29, ప్రజాజ్యోతి**
చిగురుమామిడి మండలం ఓగులాపూర్ లో 10లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వివో మహిళా సమైక్య భవనంను మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహిళా సమైక్య భవనం ప్రారంభం సందర్భంగా ఒగులాపూర్ గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ మహిళా సమైక్య భవనం కేవలం ఒక భవనం మాత్రమే కాదని,గ్రామ ప్రజల ఐక్యతకు,మహిళల సాధికారతకు,గ్రామాభివృద్ధికి ఒక కేంద్ర బిందువుగా నిలవబోతోందన్నారు.మహిళా సంఘాల సమావేశాలు,స్వయం ఉపాధి కార్యక్రమాలు,శిక్షణా తరగతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన సమావేశాలు ఇకపై ఒకే చోట నిర్వహించుకునే అవకాశం ఈ భవనం ద్వారా కలుగుతుందన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,మహిళా సాధికారత,ఆర్థిక బలోపేతం కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు.గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమైక్య భవనం గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎల్లప్పుడూ ఉపయోగపడేలా అందరూ కలిసి పరిరక్షించాలని,ఒగులాపూర్ గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు,తాగునీరు,రహదారులు, విద్యుత్, విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వం తన వంతు సహకారాన్ని అందిస్తుందన్నారు.యుద్ధ ప్రాతిపదికన వివో బిల్డింగులు పూర్తిచేసి మహిళలకు అందుబాటులోకి తీసుకువచ్చిన సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి అభినందించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు పోటీ పడాలని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువచ్చి ప్రజలకు న్యాయం చేయాలని చెప్పారు.ఈ భవనం నిర్మాణానికి స్థలం విరాళం ఇచ్చిన దాతలకు అభినందనలు తెలిపారు.అనంతరం చిగురు మామిడి మండల కేంద్రంలో 16లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న వివో మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్వర్,తహసిల్దార్ కనుకయ్య, ఒగులాపూర్ సర్పంచ్ గడ్డం రమాదేవి,చిగురుమామిడి సర్పంచ్ ఆకవరం భవాని, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందె సురేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి ఒక్క మొక్కను సంరక్షించాలి

### - ఎంపీడీవో రాజేశ్వరి..

**రామడుగు, జూన్ 29 (ప్రజా జ్యోతి)**
నాటిన ప్రతి ఒక్క మొక్కను సంరక్షించాలని రామడుగు ఎంపీడీవో రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సోమవారం రామడుగు మండలం షా నగర్ గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో సర్పంచ్ గునుకొండ శైలజ తో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్ల వెంట ప్రభుత్వ ప్రైవేటు ఖాళీ స్థలాలను గుర్తించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. ఈ ఇట్టి వన మహోత్సవం కార్యక్రమంలో రైతులను భాగస్వామ్యం చేస్తూ రోడ్డు పక్కన నాటే మొక్కల సంరక్షణ బాధ్యత సంబంధిత రైతులకు అప్పచెప్పాలని అలాగే వాటి ఫలాలను కూడా రైతులే పొందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, వాటి సభ్యులు శంకర్, స్వప్న, నరేష్, రమ్యకృష్ణ, సురేష్, మోహన్,తిరుపతి,రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్, పాల్గొన్నారు

## కోనేరుపల్లిలో భూముల డిజిటల్ రీ సర్వే ప్రారంభం



**చొప్పదండి, జూన్ 29 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి మండలం కోనేరుపల్లిలో సోమవారం భూముల డిజిటల్ రీ సర్వేను తాసిల్దార్ పి.నవీన్ కుమార్ ప్రారంభించారు. ప్రతి సర్వే నెంబర్ లో ఉన్న భూమికి డిజిటల్ కోఆర్డినేట్లు కేటాయించడం ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలు రాకుండా దోదపడుతుందని తాహసిల్దార్ అన్నారు. ఈ రీసర్వే ద్వారా భూమి ఎక్కడ ఉంది, దాని విస్తీర్ణం ఎంత, సరిహద్దులు ఏంటి అనే విషయాలను కచ్చితమైన మ్యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చని తెలిపారు. ధరణి స్థానంలో ప్రవేశపెట్టిన 'భూ భారతి' నూతన చట్టంలో భాగంగా భూముల రీసర్వే తోపాటు రికార్డుల ప్రక్షాళన జరుగుతున్నదని పేర్కొన్నారు. దీని ద్వారా డిజిటల్ పట్టాలు, హక్కుల నమోదు జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ వేణుగోపాల్ ,సర్వేయర్ శ్రీనివాస్, ఆర్ ఐ టి. త్రిపాల్ సింగ్, జిపిఓ వీరేందర్,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మృతుడి అంత్యక్రియలో పాల్గొన్న.మాజీ ఎంపీపీ. గోపగోని సారయ్య గౌడ్

**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 29 (ప్రజా జ్యోతి)**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మడిపల్లి కాలనీ మాజీ ఉపసర్పంచ్ చిట్టంపల్లి అశోక్ తండ్రి సోమవారం రోజున



మృతి చెందాడు. మృతుడి అంత్యక్రియల్లో. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.అంతిమయాత్రలో పాల్గొన్నారు.